# LOVE MY FOUNDATION

R I D 3150 District Event

on **25th August**, 2010 at **Hotel Marriott**, Hyderabad

Host : **Rotary Club of Hyderabad East**

BUILDING COMMUNITIES
BRIDGING CONTINENTS

---

"Charity is no Charity, unless it pinches you" *-Mother Teresa*

ప్రియమైన రొటేరియన్‌కు,

శుభాభినందనలు.





2010 ఆగష్టు 25 న రోటరీ అంతర్జాతీయ నాయకులు, ప్రస్తుత అంతర్జాతీయ రోటరీ ఫౌండేషన్ ఛైర్మన్ మరియు రోటరీ అంతర్జాతీయ పూర్వాధ్యక్షులు **కార్ల్ విల్‌హెమ్ స్టెన్‌హేమర్,** వారి సతీమణి **మోనిక** గారితో కలిసి మన జిల్లాలో పర్యటిస్తున్నారని మీకు తెలియచేయుటకు నేను చాలా సంతోషిస్తున్నాను. రోటరీ ఫౌండేషన్ ట్రస్టీ మరియు పాస్ట్ రోటరీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ అశోక్ మహాజన్ గారు కూడా వారితో కలిసి మన జిల్లాకు వస్తున్నారు.

వీరి సందర్శనను మన స్మృతిపథంలో గుర్తుండేటట్లుగా మనం ఒక జిల్లా కార్యక్రమం "లవ్ మై ఫౌండేషన్" అనే పేరుతో నిర్వహిస్తున్నాము. ఈ కార్యక్రమం రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఈస్ట్ ఆతిథ్యంలో అధ్యక్షులు మధుబాబు మరియు క్లబ్ సభ్యులందరి సహకారంతో పిడిజి గిరి గారి సలహాలతో, రొ. రాహుల్ అగర్వాల్ ఛైర్మన్‌గా ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి వేదిక హైదరాబాద్‌లో టాంక్‌బండ్ వద్ద గల **హోటల్ మేరియట్** కన్వెన్షన్ హాలు. **రిజిస్ట్రేషన్ మరియు ఫెలోషిప్‌తో సాయంత్రం గం. 6.00 లకు** మొదలై సభా కార్యక్రమం గం. 7.00 నుండి గం. 9.00 వరకు తదుపరి పసందైన విందుతో కార్యక్రమం ముగుస్తుంది. రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 750/-, గోల్డెన్ పేట్రన్ రూ. 5,000/- గా నిర్ణయించడమైనది.



డిజియన్ టి.వి.ఆర్. మూర్తి మరియు వారి శ్రీమతి డా. శశికళ గార్లను కార్ల్ విల్‌హెమ్ స్టెన్‌హేమర్ మరియు మోనికా గార్లకు స్పెషల్ ఎయిడ్‌లు గాను అలాగే మన జిల్లా రోటరీ ఫౌండేషన్ ఛైర్మన్ పిడిజి డా. విజేంద్రరావు గారిని ట్రస్టీ **అశోక్ మహాజన్** గారికి స్పెషల్ ఎయిడ్ గాను వ్యవహరించవలెనని నేను వారిని కోరియున్నాను. మన అతిథులు 25 వ తేదీన హైద్రాబాద్‌లో గల శంషాబాద్ **అంతర్జాతీయ విమానాశ్రయంలో** ఉదయం గం. **9.55** లకు **జెట్ ఎయిర్‌వేస్ ఫ్లయిట్ నెం. 9 డబ్ల్యు 2748** ద్వారా వచ్చుచున్నారు. వీలైనంత మంది రొటేరియన్లు మాతో కలిసి వారికి స్వాగతం పలికేందుకు విమానాశ్రయానికి రావలసినదిగా కోరుచున్నాము.

ఈ కార్యక్రమంలో రోటరీ ఫౌండేషన్ ఛైర్మన్ కార్ల్ విల్‌హెమ్ స్టెన్‌హేమర్ మరియు ట్రస్టీ అశోక్ మహాజన్ గార్ల సందేశాల్ని వినే అరుదైన సదవకాశం మనకు కల్గుతుంది. మన జిల్లా ప్రాజెక్ట్‌లను కూడా వారికి వివరించవచ్చు. ఈ సందర్భంగా **ఎండోమెంట్ ఫండ్స్ స్థాపించిన వారికి, మేజర్ డోనార్లు మరియు పాల్ హారిస్ సొసైటీ** సభ్యులకు గుర్తింపు మరియు సత్కారం జరుగును. ఈ సంవత్సరం **నూతనంగా పాల్ హారిస్ ఫెలో** అయిన వారికి మరియు **EREY** సభ్యులకు కూడా గుర్తింపు కలదు. **ప్రతి క్లబ్** కు వారి సభ్యులందరూ కార్ల్ విల్‌హెమ్ స్టెన్‌హేమర్‌తో కలిసి **గ్రూప్ ఫోటో** తీసుకునే అవకాశం కలదు.

ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై అత్యంత విజయవంతం చేయగలరని కోరుచున్నాను.

ఇట్లు

సదా రోటరీ సేవలో

**రొ. రాజ్యలక్ష్మి వడ్లమాని**

జిల్లా గవర్నర్, రోటరీ జిల్లా 3150